నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

సంఘ సంస్కర్త ఎం.వీ. భాగ్యరెడ్డి వర్మ జయంతి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

దళిత వైతాళికులు ,సంఘ సంస్కర్త ఎంవీ భాగ్యరెడ్డి వర్మ అని కలెక్టర్ జీ.రవినాయక్ అన్నారు. బుధవారం దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు సమీకృత కలెక్టరేట్ లోని ఎస్. ఐ.సీ కాన్ఫ రెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో బుధవారం అధికారికంగా నిర్వహి ంచారు. జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శమైన ఆయన జీవితాన్ని, ఆయన చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి కే.వీ.వీ.రవి కుమార్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు , జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ , మరియమ్మ మాత పూజలో.. అభిమన్యురెడ్డి



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో మంగళవారం రాత్రి 8:00 గంటల సమయంలో బంజా రాల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ సేవాలాల్ మహా రాజ్, మరి యమ్మ మాత పూజా కార్యక్ర మానికి బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమ న్యురెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్ర మానికి విచ్చేసిన అభిమన్యురెడ్డిని బదిలీతండా ప్రజలు ఆహ్వా నించారు.

ఈవీఎంలలో నేతల భవితవ్యం

- జూన్ 4 వరకు ఉత్కంఠ
- జోరుగా పందెం కాస్తున్న నాయకులు
- మాదే గెలుపు అంటూ నాయకులు కార్యకర్తల ధీమా
- సమాలోచనలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల ఫలితాల కోసం జూన్ 4 వరకు ఆగాల్సిందే. ఈ లోపు నాయకులు, కార్యకర్తలు తమ పార్టీదే గెలుపంటూ.. ధీమా వ్యక్తం చేస్తున్నారు. ధీమా కాస్త పందెం కాసేవరకు చర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ తప్పకుండా గెలుస్తోందని చర్చలు జోరుగా సాగుతున్నాయి. గెలుపో టములు ఎలా ఉన్నా... నేతల భవితవ్యం ఈవీఎంలలో భద్రంగా ఉంది. ఉత్కంఠతకు తెరదించేదాక పార్టీల నాయ కులు, ప్రజలు ఎవరికి వారే గెలుపు తమదేనంటూ వాద నలు చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 13 న జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గాలకు 50 మంది పోటీ పడ్డారు. ఓటింగ్ శాతం చూస్తే.. గతం కంటే ఎక్కువగా నమోదైంది. 72 శాతం పోలింగ్ జరగడంతో పెరిగిన పోలింగ్ ఏపార్టీకి అనుకూలంగా లెక్కలు వేసుకుంటున్నారు. షాద్‌నగర్‌లో 77.42 శాతం నమోదు కాగా నాగర్‌కర్నూల్‌లో అత్యల్పంగా 63.56 శాతం నమోదైంది. ఈసారి యువత ఏ పార్టీ వైపు మొగ్గు చూపిందో అంతు చిక్కడం లేదు. పోలింగ్ సమయానికి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరిగిందని తెలుస్తోంది. బీజేపీకి ఎక్కువగా బీఆర్ఎస్ నుంచే క్రాస్ అయ్యిందని రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తోంది.ఈ నెల 13న ఎన్నికలు జరిగితే వచ్చే నెల 4 వరకు ఫలితాల కోసం ఆగాల్సి ఉంది. ఈ లోపు నరాలు తెగేంత ఉత్కంఠ నెలకొంది.

పందెం కాస్తున్న నాయకులు..

రాహుల్ పాదయాత్ర వల్ల ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా మోడీ మత ప్రచారంతో లౌకిక విధానాలకు గొడ్డలిపెట్టులా ఉందని నమ్మారు. అందుకే నాగర్‌కర్నూల్, మహబూ బ్‌నగర్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమంటూ సవాల్ విసురుతున్నారు. మోడీ చరిష్మా దేశమంతా ఎగబాకిందని ఉమ్మడి జిల్లాలో సైతం ఆయనకు ఈసారి బ్రహ్మరథం పడతారని చెబుతున్నారు. మహబూబ్‌నగర్‌లో మూడు లక్షలు, నాగర్‌కర్నూల్‌లో 80 వేల మేజార్టీ వస్తుందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ సైతం పందెంలో ముందుం టున్నారు. తెలంగాణ సాదించిన పార్టీగా దేశంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ పట్ల నేటికి సానుకూలత ఉందని బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతారని రెండు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. టీ కోట్లు, చౌరస్తా, నల్గురు ఉన్న చోట ప్రతి నోట ఫలితాలపై చెబుతున్నారు. కొందరయితే తమ పార్టీ గెలుస్తోంది. గెలవక పోతే రూ. 10 లక్షలు చాలెంజ్ అంటూ సవాల్ విసురుతున్నారు. మహబూబ్‌నగర్‌లో ఈ వినికిడి అధికంగా ఉంది. కాంగ్రెస్ ముందు వరసలో ఉన్నా... బీఆర్ఎస్ గెలుపు ఖాయమంటూ... పందేలకు దిగుతు న్నారు. మరో 17 రోజుల్లో ఇంకా ఎటువంటి సంఘటనలు జరుగతాయో వేచి చూడాల్సిందే మరి.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేయాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ



నవ తెలంగాణ - మిడ్జిల్

సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇటీవల జ్వరంతో బాధపడుతున్న రోగులను ఇంటికెళ్లి , జిల్లా వ్యాధుల నిఘా అధికారి డాక్టర్ శశికాంత్ , జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, డిస్టిక్ టీం నాగరాజు, సుభాష్ చంద్రబోస్ శ్రీనివాసులుతో కలిసి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అలెర్ట్‌గా ఉండాలని రోగులపట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రతిరోజూ ఏరియా నీ మెడికల్ టీమ్స్ తో సర్వే చేయిస్తూ ఎప్పటికపుడు జ్వరాలు వచ్చే వారికి మందులు ఇవ్వాలని, డాక్టర్లు చూపించిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు సూచించారు. జ్వరంతో బాధపడుతున్న ఇండ్లలోకి వెళ్లి ఇండోర్ స్ప్రే చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో ప్రతిరోజు అన్ని వార్డులు పంచాయతీ కార్యదర్శి తిరిగి ప్రజలు ఆరోగ్యం పై జాగ్రత్తలు సూచించాలని, పంచాయతీ కార్యదర్శి , వైద్య సిబ్బంది కలిసి పనిచేయాలన్నారు. ఇంటి పరిసరాలలో చెత్త, మురుగు, మీరు ఎప్పటికపుడు తొలగించి ప్రతి రోజూ ఏరియాలో ఫాగింగ్ చేయమని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీమ్ వెంబడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకాంత్ , వైద్య సిబ్బంది మరియమ్మ, జంగయ్య, దేవయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

భవనంపై నుంచి పడి..

భవన నిర్మాణ కార్మికుడి మృతి



నవ తెలంగాణ - కందనూలు

నిర్మాణంలో ఉన్న భవనం పై పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు కాలుజారి కిందపడి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుల కథలు మేరకు.. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ (42) పాపి మేస్త్రిగా భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు బుధవారం నాగర్ కర్నూల్ హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ పక్కన నిర్మిస్తున్న ఐదంతస్తుల భవనం పిల్లర్లకు గోనెసంచులను ఏర్పాటు చేస్తుండగా ఒకసారిగా కాలుజారి నాల్గవ అంతస్తుపై ఉన్న మెట్లపై పడ్డాడు. ఈ విషయం గమనించిన

ఇంటి యజమానులు నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

పల్లెలెరుగని.. 'పల్లెవెలుగు'

- పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కరువు
- రోడ్డు సౌకర్యం ఉన్నా పట్టించుకోని ఆర్టీసీ
- ప్రయాణికులకు తప్పని తిప్పలు
- గ్రామాలకు దూరం అవుతున్న ప్రజారవాణా సంస్థ..
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న పల్లె ప్రజలు, తప్పని ప్రమాదాల బెడద
- మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం అందని ద్రాక్ష

నవతెలంగాణ - గండీడ్

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనే విధంగా మారింది మారుమూల గ్రామాల పరిస్థితి. మండలంలోని జిన్నారం, చెలిమిల్ల, రుసుంపల్లి, చిన్నవార్వాల్,పెద్ద వార్వాల్, జక్లపల్లి, లింగాయపల్లి గ్రామాల ప్రజలకు పల్లె వెలుగు బస్సు సేవలు అందడం లేదు. గ్రామాలు బాగు పడాలంటే ఆ గ్రామాల్లో ప్రధానంగా రోడ్డు,రవాణా సౌకర్యం ఉండాలి. ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి మధ్య అనుసంధానం చేసేది రవాణా వ్యవస్థనే. కానీ పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల వైఫల్యంతో మండలంలోని చాలా గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేదు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలను నమ్ముకుని ప్రయా ణించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. రహదారి సౌకర్యం ఉన్న ఆర్టీసీ అధికారులు బస్సులు నడపక పోవ డంతో ప్రజలు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. బస్సు సౌ కర్యం లేకపోవడంతో కళాశాలలు, పాఠశాలలకు సమ యానికి పోలేక ఆర్థికంగా నష్టపోతూ విద్యార్థులు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రజలు, విద్యా ర్థులు ఆటోలలో వ్యయ ప్రయాసల కోర్చి ప్రయాణం చేస్తూ ఇబ్బంది పడుతున్నారు. బస్సులు నడు పాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నపించిన పట్టించుకో వడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై బస్సులు నడపడానికి ఎటువంటి ఇబ్బంది లేకున్నా బస్సులు నడపడం లేదని బస్సులు నడిపితే మండల కేంద్రానికి ప్రయాణం సులువుగా అవుతుందని కానీ బస్సులు నడపడం లేదని వాపోతున్నారు. గతంలో పరిగి డిపో



నుంచి గండీడ్ మండల కేంద్రం మీదుగా కొత్లాబాద్ వరకు బస్సు నడిపే వారని ప్రస్తుతం బస్సు సౌకర్యం నిలిపివేయడంతో ఆటోలను ఆశ్రయిస్తూ అవస్థలు పడాల్సి వస్తోంది. ఇకనైనా అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మహిళలు అవస్థలు..

పల్లె వెలుగు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ వృద్ధులు, మహిళలు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి. మండల కేంద్రానికి వెళ్లాలంటే ఆటోకు రూ.50 నుంచి 60 రూపాయలు చెల్లిస్తున్నామని ఆర్థికంగా నష్టపోతూ సకాలంలో పాఠశాలలకు, కళాశాలలకు చేరలేక చదువులో వెనకబడి పోతున్నారని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందని ద్రాక్ష అన్నట్లుగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- మాజీ సర్పంచ్ అంజిలమ్మ , చిన్నవార్వాల్ గ్రామం

బస్సులు నడపాలి...



చిన్నవార్వాల్,పెద్దవార్వాల్,జక్లపల్లి,గండీడ్ మీదుగా మహబూబ్ నగర్ డిపో బస్సు సౌకర్యం కల్పించాలి. బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్న వించిన స్పందించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన మీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్న ఎమ్మెల్యే నేటికీ స్పందించకపోవడం విడ్డూరం.

- కాశీనాథ్ రెడ్డి.పెద్దవార్వాల్ గ్రామం.

బస్సు సౌకర్యం కల్పించాలి..



సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాం తాలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడు తున్నాం. పల్లె వెలుగు బస్సులు పల్లెలకు కాకుండా పట్ట ణాలకే పరిమితం అయ్యాయి.పల్లెలకు బస్సు సౌకర్యం లేక పోవడం ఆటోల కోసం పడిగాపులు కాస్తున్నాం.లేదంటే కాలినడకనే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. రానున్న వర్షా కాలంలో ప్రయాణికుల,విద్యార్థుల బాధలు వర్ణాతీతం. అధికారులు స్పందించాలి.

- మాజీ సర్పంచ్. వెంకటయ్య , లింగాయపల్లి గ్రామం.

జీవ వైవిద్య సంరక్షణ అందరి బాధ్యత

- ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ



నవతెలంగాణ - జడ్చర్ల

జీవ వైవిద్య సంరక్షణ అందరి బాధ్యత అని ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జీవ వైవిద్య మండలి , డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జీవవైవిధ్య దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్కార్ ఎడ్యుకేషన్ స్కూల్ నుంచి తెలంగాణ బొటానికల్ గార్డెన్ వరకు విద్యార్థులతో జీవవైవిధ్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. గార్డెన్ లోని వివిధ విభాగాలను గార్డెన్ సమన్వయ కర్త డా. సదాశివయ్య వివరి ంచారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు ఎలా నాటాలి విత్తనాలు ఎలా నాటారు అని ప్రాక్టికల్ గా చేసి చూపించిన తరువాత విద్యార్థులే మోదుగ విత్త నాలు నాటారు. అనంతరం కళాశాలలోని జీవవైవిధ్య పరిశోధనా, విద్యాకేంద్రం లో ఏర్పాటు చేసిన సమా వేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అప్పియ చిన్న మ్మ అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసం చేసిన చిన్నమ్మ జీవవైవిధ్య సంరక్షణ మన అందరి బాధ్యత అని వక్కాణించారు. అందులో భాగంగా నే కళాశా లలో ప్రకృతి పరిరక్షణకు కావలసిన అన్ని పనులు చేస్తున్నామని, అందులో భాగంగా గార్డెన్ అభివృద్ధి, పాముల సంరక్షణ చేపడుతున్నామన్నారు. సమావేశ సమన్వయకర్త డా. సదాశివయ్య మాట్లాడుతూ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సర థీమ్ అయిన లిప్రణాళిక లో భాగం అవుదాంలి అనే అంశంలో అందరూ ప్రణాళికలో భాగం కావా లన్నారు. జీవవైవిధ్య సంరక్షణ లో ప్రకృతి వ్యవసా యం కూడా భాగమేనని తద్వారా జీవవైవిధ్య సంర క్షణ జరిగినట్టే అన్నారు. మానవుని అత్యాశ వల్ల జీవవైవిధ్యము నష్టపో తున్నదని అన్నారు. చాలా వేగంగా జీవులు అంతరించిపోతున్నాయన్నారు. వా టిని అంతరించకుండా కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ప్రణాళికలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు. జడ్చర్లలో నర్సరీ నిర్వహిస్తున్న కృష్టారెడ్డి మాట్లాడుతూ కుక్కను పెంచినా మొక్కను పెంచినా విశ్వాసంతో ఉండి మానవాళి రక్షణకు ఉపయోగపడ తాయన్నారు. మరో రైతు బాద్మి రవి శంకర్ మాట్లాడుతూ విదేశీ సంస్కృతి వల్ల దేశీయ పద్ధతు లను మరచిపోయి లేని రోగాలను కొనితెచ్చుకుం టున్నామన్నారు. ముచ్చర్ల కృష్ణయ్య మాట్లాడుతూ గోసంరక్షణ వల్ల ప్రకృతి వ్యవసాయం చేయవచ్చని పేర్కొన్నారు. మహిళా రైతు మంగమ్మ మాట్లాడుతూ ప్రకృతిసేద్యం వల్ల ఆరోగ్యం వనకూరుతుందన్నారు. హర్యా నాయక్ ఎద్దుల గానుగ ద్వారా తయారు చచేసే నూనెను ఉపయోగించటం వల్ల ఆనారోగ్య సమస్యలు రావన్నారు. అనంతరం సంస్కార్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్కృతత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసా యం చేస్తున్న కృష్టారెడ్డి, రవిశంకర్, కృష్ణయ్య, హర్యా నాయక్, మంగమ్మ లను ఘనంగా పుష్పగుచ్ఛం అందించి, నూలు టవల్, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అవవగాహన కార్యక్రమం ఏర్పా టు చేసి విద్యార్థుల కు పాముల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనం తరం విద్యార్థుల తో కలసి గార్డెన్ లో సీతా ,అశోక మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సం స్కార్ ఎడ్యుకేషన్ టీచర్ లు సందీప్, రాధిక, పరిశోధక విద్యార్థి రమాదేవి, ఎన్ఎస్ఎస్ వాలం టీర్లు రాహుల్, మనీషా, అంకిత, లక్ష్మీ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.



మతిస్థిమితం లేని వ్యక్తిని .. చేరదీసిన గిరిజన నాయకులు



- స్నానం.. కొత్త బట్టలు వేయించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన గిరిజనులు
- మానవత్వంతో చేరదీసిన యువకులకు పలువురి ప్రశంసా

నవతెలంగాణ - బాలానగర్

మతిస్థిమితం కోల్పోయి.. తాను ఎక్కడ ఉన్నాను.. ఎక్కడికి వెళు తున్నానో తెలియని పరిస్థితుల్లో ఉన్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తిని గిరిజన నాయకులు చేరదీసిన సంఘటన రాజాపూర్ మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం మద్రాసు తండాకు చెందిన సర్దార్ అలియాస్ శీను నాయక్ అనే గిరిజన యువకుడు మతి స్థిమితం కోల్పోయి గత రెండు నెలల క్రితం ఖమ్మం నుండి కాలినడకన భిక్షాటన చేసుకుంటూ రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడంతో గమనించిన డీఎస్పీ 2008 సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మరి కొందరు గిరిజన నాయ కులు చేరదీశారు. మతి స్థిమితం కోల్పోయిన వ్యక్తితో శ్రీనివాస్ నాయక్ మాట్లాడి అతని గ్రామం జిల్లా గురించి వివరాలు తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లా అని తెలియడంతో ఖమ్మం ప్రాంతంలో ఉన్న అతని మిత్రులకు అతని ఫోటోలు పెట్టి వివరాలు సేకరించారు. దీంతో మతిస్థిమితం కోల్పోయిన తమ్ముడు అతన్ని గుర్తుపట్టి తాను నా సోదరుడు అని, ఇంటికి తీసుకు వెళ్లేందుకు తాము వస్తున్నామని చెప్పడంతో శ్రీను నాయక్ మరికొందరు గిరిజన నాయ కులు ఆ వ్యక్తికి స్నానం, కటింగ్, గడ్డం తీపించి కొత్త [illegible] తొడిగించారు.అనంతరం వారు వెళ్లేందుకు బస్సు చార్జీలు కూడా సమ కూర్చారు. మతి స్థిమితం లేని తన అన్న కోసం గాలిస్తుండగా రాజాపూర్ మండల కేంద్రంలో మానవ త్వంతో చేరదీసిన గిరిజన నాయకులకు ఈ సందర్భంగా అతని సోదరుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి డబ్బులు తీసుకోకుండా మతి స్థిమితం లేని వ్యక్తికి కటింగ్, గడ్డం చేసేందుకు ముందుకు వచ్చిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మంగలి శ్రీహరిని పలువురు అభినం దించారు. అలాగే యువకుడిని చేరదీసిన మోత్కులకుంట తండా మాజీ సర్పంచ్ రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, జగన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, వెంకట్ నాయక్, మరి కొంతమంది గిరిజన నాయ కులకు ఈ సందర్భంగా మతిస్థి మితం కోల్పోయిన వ్యక్తి సోద రుడు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజనుల్లో భక్తిభావం నచ్చింది

- గిరిజన వేషధారణ ధరించి..
- ఆకట్టుకున్న అభిమన్యురెడ్డి
- ప్రత్యేక పూజలు చేసిన అభిమన్యురెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

గిరిజనుల్లో ఉన్న భక్తి భావం, వారి సాంప్ర దాయాలు తనకెంతో నచ్చాయని బీఆర్ఎస్ యువ నేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడు అభిమన్యురెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి రాజాపూర్ మండల పరిధిలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తండాలో నిర్వహించిన శ్రీ కాళికాదేవి, తుల్జా భవాని మాత ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ... బంజా రాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్' అని అన్నారు. స్థిరనివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని మూఢనమ్మకాల నుంచి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని, బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ హితోపదేశం చేసి గిరిజనుల్లో భక్తి భావాన్ని పెంపొం దేందుకు కృషి చేశారన్నారు. అంతకు ముందు అమ్మ వార్ల ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరైన అభి మన్యు రెడ్డికి గిరిజన నాయకులు తమ వేషధారణను అలంకరించారు. గిరిజన వేషధా రణను ధరించిన అభిమన్యు రెడ్డి గిరిజన చిన్నా రులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారితో సెల్ఫీలు దిగారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని గిరిజనుల ఆటా, పాటలను తిలకించారు. గిరిజనుల ఆరాధ్య దైవంగా పిలువబడే పలు పండుగల విశిష్టతను పలువురు గిరిజనులు అభిమన్యు రెడ్డికి వివరించారు. అమ్మ వార్ల పూజ కార్యక్రమాలకు ఆహ్వానించగానే విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం తమకేంతో సంతోషంగా ఉందని పలువురు గిరిజనులు అభి మన్యు రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అమ్మవార్ల పూజ కార్యక్రమాల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గిరిజన నాయకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com



అందుబాటులో వరి విత్తనాలు

నవతెలంగాణ - అమరచింత

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అమరచింత మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో ఆర్ఎన్ఆర్ వరి విత్తనాలు సరఫరా చేసేందుకు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి ఆర్ఎన్ఆర్ వరి విత్తనాలు, అలాగే జీలుగు విత్తనాలు ఆగ్రో రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు ఆ విత్తనాలను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆర్ఎన్ఆర్ వరి విత్తనాలు 25 కేజీల బస్తా సబ్సిడీతో రూ.1,094 ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయిస్తున్నారని రైతులకు తెలిపారు. అలాగే జీలుగు విత్తనాలు సబ్సిడీతో రూ.1,116 ధరలను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మండల రైతులు తమ తమ రైతు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకువెళ్లి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో పర్మిట్ తీసుకొని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని కొత్తకోట రోడ్డు నందు నూతన అభిరుచి రెస్టారెంట్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుంటుందన్నారు. ఇందుకు నిదర్శనం ఈ విధంగా రెస్టారెంట్లు నిర్వహించుకుంటూ తాను లబ్ధి పొందుతూ ఇతరులకు కూడా ఉపాధి కల్పించే విధంగా ఉంటుందన్నారు. మనసు పెడితే ఏదైనా సాధించే సత్తా యువతకుందన్నారు. కాబట్టి ఎవరు కూడా నిరుత్సాహపడకుండా తమదైన శైలిలో వివిధ రంగాలలో కొత్త నైపుణ్యాలను తీసుకొస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కలిగించే విధంగా చేసి చూపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యాలయానికి డెడ్ ఫ్రీజర్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అనిమోని పైళ్ళ వెంకటన్న బుదవారం ఆ గ్రామ పంచాయతీకి డెడ్ బాడీ ఫ్రీజరును తల్లి చెన్నమ్మ తండ్రి చంద్రయ్యల జ్ఞాపకార్థకంగా అందజేశారు. తహశీల్దార్ అబ్రహాం లింకన్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి రవికి ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఆలోచన చేసి ఫ్రీజరును అందించినందుకు గ్రామ ప్రజలు వెంకటన్న సేవలను కొనియాడారు. గతంలో దుప్పల్లి, కొత్తపల్లి గ్రామాలకు సర్పంచుగా ఉంటూ కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా కొనసాగి ప్రజలకు సేవలు అందిస్తున్న వెంకటన్న మరోసారి గ్రామ ప్రజలపై ఆదరణ చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనను తహశీల్దార్ అబ్రహాం లింకన్ సమక్షంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈట మహేందర్, రమేష్, రాజేష్, మౌలానా, చిన్న, మాసన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

23న లక్ష్మీనరసింహస్వామి జయంతోత్సవాలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని శంకర్ గంజిలో ఈనెల 23 గురువారం లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు న్యాయవాది ధారా వెంకటేష్, దాచా లక్ష్మీనారాయణ, దాచా శివకుమార్, లకిశెట్టి శ్రీకాంత్, నూకల విజయ్, క్రాంతి, ట్రాన్స్‌పోర్ట్ ఈపూర్ వెంకటేష్, నూకల నాగరాజ్, చిట్యాల నరసింహ, ఆలయ పురోహితులు వెంకటేశ్వరరావు శర్మ తెలిపారు. ఉదయం 10.50గటలకు లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం స్వామి ఊరేగింపు ఉంటుందని తెలిపా రు. కావున ఆలయంలో జరిగే స్వామివారి పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. తీర్థ ప్రసాదం అన్న ప్రసాదం స్వీకరించాలని వారు తెలిపారు.

తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

నవతెలంగాణ-కొత్తూరు



కొత్తూరు మున్సిపాలిటీలో ఈనెల 19న ఇంటి నుండి బయలుదేరి అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభించింది. కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. పారిశ్రామి కవాడలోని బిందు సారియ పరిశ్రమలో పనిచేస్తున్న సుజిత్ దాస్ ఈనెల 19న ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి చేరుకోలేదు.

మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న కొత్తూరు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెతుకుతుండగా బుధవారం సాయంత్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చచ్చాడుతుండగా కొత్తూరు పోలీసు బృందం గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

హైదరాబాదులోని తన కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా బీజేపీ నాయకులు బుధవారం కలిశారు. అనంతరం ఆయనను యాచారం మండలం బీజేపీ అధ్యక్షుడు తాండ్ర రవీందర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయనకు వారు వివరించారు. దీనికి సానుకూలంగా జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ స్పందించారు. సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని వారికి స్పష్టం చేశారు. గిరిజనుల అభివృద్ధికి సహకరించే విధంగా చూడాలని వారు ఆయనకు హితవు పలికారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా మండలాధ్యక్షుడు సభావత్ గణేష్ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించిన జిల్లా పోగ్రామ్ అధికారి

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు బుధవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోనీ హాజరు పట్టిక పరిశీలించి స్టాఫ్ అందరూ హాజరుకావాలని సూచించారు. అలాగే ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల నమోదు రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఎంసీహెచ్ కిట్టు, ఎన్‌సీడీ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ వినీల, పీహెచ్ఎన్ సత్యమ్మ, హెల్త్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, ఫార్మసిస్ట్ కుమారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్త లు పాల్గొన్నారు.

వేసవి దుక్కులతో అధిక దిగుబడులు



నవతెలంగాణ - వీపనగండ్ల

పంటల సాగులో వస్తున్న మార్పులను ఆధునిక పద్ధతులు ఎప్పటికప్పుడు అనుసరిస్తేనే అధిక దిగుబడులు అనుకున్న ఫలితాలు సాధించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పొలం పనులు ప్రారంభమయ్యాయి. గత నెల వరకు తమ తమ పొలాల్లో ఉన్న వరితో పాటు అంతర పంటను తొలగిస్తు రైతులు దుక్కి దున్నడం ప్రారంభించారు. వేసవిలో దుక్కి దున్నితే నేలలో ఉన్న క్రిములు, కీటకాలు చనిపోతాయని అన్నదాతలు పేర్కొంటున్నారు. రైతులు యాసంగి పంటను పొంది ఖరీఫ్ పంటకు సాగుకు సిద్ధమవుతున్నారు. మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా 11,905 రైతులు ఉన్నారు. సుమారు 27వేల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు చేస్తున్నారు. అందులో వరి 14,500, వేరుశనగ 3,500, మినుములు 3200, కందులు 450, పామాయిల్ 530, మామిడి తోటలు 4,800 ఎకరాల్లో ఎకరాల్లో సాగు చేయడం జరుగుతుంది. వేసవిలో దుక్కి దున్ని వేడి చల్లారిన తర్వాత విత్తనాలు విత్తితే ఆశించిన ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. దుక్కులు దున్నడం వల్ల కలుపు బెడద తగ్గించవచ్చు. దుక్కి సిద్ధం చేసుకోకుంటే కలుపు బాగా పెరిగి భూమిలోని పోషక పదార్థాలు గ్రహించి భూసారాన్ని తగ్గిస్తాయి. భూమి పొరల్లో దాగి ఉండే కీటకాల గుడ్లు పంటలకు చీడపీడలు ఆశించడానికి కారణమయ్యే సిలింద్రాలు నశిస్తాయి. మే, జూన్‌లో కురిసే చిరుజల్లులకు లోతుగా దుక్కులు దున్నడం వల్ల పడిన వాన భూమిలోకి నేరుగ ఇంకి నాటిన విత్తనం ఏపుగా పెరుగుతుంది. మొదలు భూమిలో కలిసి, కుళ్ళిపోయి సేంద్రియ ఎరువుగా మారి పంటలకు బలం చేకూరుస్తాయి. రైతులు వేసవి దుక్కులతో పొలం దున్ని అధిక దిగుబడులను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

వర్షాలు పడ్డాకే విత్తుతాం..



ప్రస్తుతం ఎండలు బాగా మండుతున్నాయి. దీంతో దుక్కులు దునిన సాగు భూమిని విత్తనాలు నాటేందుకు సిద్ధంగా చేస్తున్నాం. పెద్దవాన కురువండే విత్తనాలు నాటడం మంచిది కాదని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు వారి సూచనలు పాటిస్తాం.

- ఎల్ల స్వామి, రైతు సంపత్‌రావు పల్లి

దుక్కి దున్ని ఖరీఫ్ సీజన్ కు సిద్ధం కావాలి..



భూమిలో వేడి చల్లారకముందు విత్తనాలు వేసుకో వద్దు తర్వాత విత్తితేనే మొక్క లు ఎదిగి దిగుబడులు పెరుగుతాయి. లోతుగా దిక్కీ దున్నడం వల్ల ప్రయోజనాలు ఏమిటో ముందు తరం అన్నదాతలకు తెలుసు. వేసవిలో దుక్కి దున్ని ఖరీఫ్ సీజన్ కు తయారు కావాలి.

- దాకేశ్వర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి

భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి



మాదారి భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. భాగ్య రెడ్డి వర్మ 137వ జయంతి ఉత్సవాలను బుధవారం ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరఫున అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, సంఘ నాయకులు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదారాబాద్ లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి చేశారని తెలిపారు. ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ సూచించిన బాటలో పయనించిన జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు. అనంతరం సంఘ నాయకుడు రాజారాం ప్రకాశ తన చక్కటి పాట ద్వారా భాగ్యరెడ్డి వర్మ జీవిత కథను వివరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి నుషిత, జిల్లా అధికారులు, సంఘం నాయకులు గంధం నాగరాజు, గిరిరాజా చారి, టి.వెంకటస్వామి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రేపు రాజేంద్రనగర్‌లో సీడ్ మేళా

- ప్రదర్శనకు ఉంచనున్న వివిధ రకాల విత్తనాలు
- 2 వేల మంది రైతులు పాల్గొంటారని అంచనా

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

హైదరాబాదులోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసా య యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 24న సీడ్స్ మేళా జరుగుతుందని సీడ్ యాచారం మండల వ్యవసాయ అధికారి సందీప్ బుధవారం ప్రకట నలో తెలిపారు. ఈ మెయిల్ ఆ ప్రధాన లక్ష్యం అధిక దిగుబడులనిచ్చే వివిధ రకాల పంట విత్తనాలను ప్రదర్శన చేస్తారని తెలిపారు. సంకరజా తుల విత్తనాల ప్రదర్శించడానికి రైతులకు ఒకే చోట నాణ్యమైన సీడ్స్ దొరికేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధన కేంద్రం వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన కేం ద్రం, ఉద్యాన, పశు వైద్య విశ్వవిద్యాయాలు, ఐకార్ ఇనిస్టిట్యూట్లు, పబ్లిక్ సెక్టార్ ఆ విత్తనాల పంట రకాలను ప్రదర్శనకు ఉంచు తారని వివరిం చారు. కార్యక్రమంలో విత్తనాల విక్రయ ఏజెన్సీలు, 2 వేల మంది రైతు లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రఫీ బహుమతి గ్రహీత పోలోజు ప్రవళిక

- జీవవైవిధ్యంపై రెండో బహుమతి
- ఆమెకు అభినందనలు తెలిపిన పలువురు



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

ప్రపంచ జీవవైవిధ్యం దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ దగ్గర ఉన్న కేబీఆర్ నేషనల్ పార్కులో బుధవారం ఫొటోగ్రఫీ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బయో డైవర్సిటీ అధికారులు కాళీ చరణ్, ఎస్ కాటేడి, ఐఎఫ్ఎస్ అధికారి మోహన్ చంద్ర, ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్‌లు పాల్గొన్నారు. అనంతరం జీవవైవిధ్యంపై నిర్వహించిన ఫొటో ప్రదర్శనను వారు తిలకించారు. ఇందులో భాగంగా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన పోలోజు ప్రవళిక ఉత్తమ ఫోటోగ్రఫీ రెండో బహుమతిని అందుకున్నారు. అనంతరం అధికారులు ఆమెను అభినందించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ప్రవళిక అధికార బృందా నికి కృతజ్ఞతలు తెలిపారు.

'వడ్లకు బోనస్ ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర'

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వడ్లకు బోనస్ ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందని మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బాధ్యతను కలెక్టర్లకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిచి కొనుగోలు లేక రైతులు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ధాన్యం కుప్పం మీద ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇప్పటికే 66 లక్షల టన్నుల వరి ధాన్యాలు కొంటె కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి కేవలం 36 లక్షల టన్నులు ధాన్యాన్ని కొన్నదని ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల కోట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అదే రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతు డిక్లరేషన్ పేరిట భారీ సభ పెట్టి ప్రియాంక రాహుల్ గాంధీ చేత రైతులకు మద్దతు ధరతో పాటు వరి ధాన్యంపై క్వింటాలుకు 500 మొక్కజొన్నకి 330, చెరకుకు 830, మిర్చి, పసుపు 550, పప్పు ధాన్యాలకు 350 మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి నేడు దాటవేయడం రైతులను మోసం చేయడమేనని వారు దుయ్యబట్టారు. ఇప్పుడు కేవలం సన్నబడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ఆన్‌లైన్‌లో అంతర్యం ఏమిటో తెలపాలన్నారు. రాష్ట్రంలో 90 శాతం దొడ్డు బియ్యమే పండిస్తారని కేవలం 10 శాతం మాత్రమే సన్నబియ్యం పండిస్తారన్నారు. రాష్ట్రంలో పండే 1.20 కోట్ల టన్నుల వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలంటే 6 వేల కోట్లు అవుతుందని బోనస్ ఇవ్వకుండా కుట్ర జరుగుతుందన్నారు. ఇకనైనా మంత్రి వర్గం మరోసారి పున సమీక్షించి వరి ధాన్యాన్ని 500 బోనస్‌తో కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా రైతు భరోసా కింద రెండు పంటలకు రూ.15వేలు ఇస్తామని చెప్పి కేవలం రూ.5వేలు ఇచ్చి 2500 ఎగ్గొట్టారన్నారు. వానకాలం పంటకు ఇచ్చే రూ.7,500 కలిపి జూన్ నాటికి 2,500 కలిపి మొత్తం 10వేలు ఇవ్వలని ఆయన డిమాండ్ చేశారు.

'ఓక్రిడ్జ్ బాచుపల్లి' సీబీఎస్ఈ పరీక్షలో అద్భుత ఫలితాలు

- బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహోర్ట్ మొత్తం 77.2 శాతం సగటు స్కోర్




నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 విద్యాసంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించింది. సమగ్ర విద్యావిధానం, అంకితభావంతో విద్యా సాధనలో ముం దుంది. శేరిలింగంపల్లి ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహెహార్ట్ మొత్తం 77.2శాతం సగటు స్కోర్ సాధించింది. ఇందులో 67శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. కామర్స్ స్ట్రీమ్‌లో యువ గణేష్ నార్నే అసాధారణంగా 95.4 శాతం స్కోర్‌తో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచారు. నేహా గిరీష్ కలగుడి 90.4 శాతం సాధించారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఆదిత్య రామారావు 93 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. సామల కేదార్ రెడ్డి 92శాతంతో ఉన్నారు. 12వ తరగతి టాపర్ యువ గణేష్ నార్నే మాట్లాడుతూ.. ముందుకు నడిపించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 10 సగటు స్కోరు 81 శాతంగా ఉంది. ముఖ్యంగా 69 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించారు. శ్రీరామ్ వేణు గోపాలన్ అసాధారణంగా 97 శాతం స్కోర్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనికా రస్తోగి, మనీత్ కౌర్ సంయుక్తంగా 95.6 శాతం స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచారు. 10వ తరగతి టాపర్ శ్రీరామ్ వేణుగోపాలన్ మాట్లాడుతూ.. గణితంలో సరైన స్కోర్ రావడం పట్ల సంతోషిస్తున్నాన న్నారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ.. తమ విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలు ఎనలేని గౌరవాన్ని తెచ్చాయన్నారు. ఇది ఎంతో గర్వంగా ఉందన్నారు. బోర్డు పరీక్షలలో తమ విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనతో పాఠశాల బలమైన సంస్కృతి హైలైట్ అయిందన్నారు. విజయం ఎప్పుడూ స్ఫూర్తిని పొందుతూనే ఉంటుందన్నారు. తమ విద్యార్థులు పెద్ద కలలు కనేలా ఇది చేస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఓక్రిడ్జ్ నిబద్ధత తిరుగులేనిదన్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లిలోని సీబీఎస్ఈ హెడ్ షాలినీ సింఘాల్ మాట్లాడుతూ.. అసాధారణమైన ఫలితాలతో పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు గణితం, ఇన్ఫర్మేటిక్స్ ప్రాక్టీస్‌లలో పరిపూర్ణ స్కోర్లు వారి అసాధారణ సామర్థ్యాలకు, ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం ఫలితం ఒక ప్రమాణాన్ని ఏర్పరుచుకుందన్నారు. నిరంతర అభివద్ధిని కొనసాగించడాన్ని సూచించే 'కైజెన్' ధర్మాన్ని పాఠశాల ఉదహరించిందని తెలిపారు.

నేడు మదన గోపాలస్వామి రథోత్సవం

నవతెలంగాణ - పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలోని జటప్రోల్ గ్రామంలో మదన గోపాల స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా రూపుదిద్దుతున్నారు. సురభి వంశస్థుల కాలం నుండి ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా పేరుగాంచింది. ఈ నెల 19 ఆదివారం ప్రారంభమైన ఈ బ్రహోత్సవాలు 24 శుక్రవారం ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మదన గోపాల స్వామి రథోత్సవాన్ని సాయంత్రం 6 గంటలకు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ జటప్రోల్ గ్రామానికి చాలా పురాతనమైనటువంటి చరిత్ర ఉంది. రావణాసురుడు సీతను అపహరించి లంకను చేరవేయు సమయంలో జటాయువు రెక్క తెగి ఈ ప్రాంతంలో పడినందున ఈ ప్రాంతానికి జటప్రోలు అనే పేరు వచ్చిందని అక్కడ ఉన్నటువంటి స్థానికులు నమ్ముతారు. శ్రీకృష్ణ దేవరాయల కవి పండితుల పోషణకు దీటుగా కవి పండితులను ఆదరించి దర్శన కాంచీపురం నుండి అర్చకులను తెప్పించి స్థానచార్యులుగా చేసి తెంగల సంప్రదాయాన్ని ఈరోజుకు పాటిస్తున్నారు. ఈరోజు వరకు సురభి వంశస్థ రాజులచే పూజలను నిర్వహిస్తున్నారు. 1948 జటప్రోలు సంస్థానం అనంతరం సుమారు 75 సంవత్సరాల తర్వాత ప్రస్తుత రాజు శ్రీమాన్ రాజు సురభి వెంకట కుమార కృష్ణ బాల ఆదిత్య లక్ష్మారావు మదన గోపాల స్వామికి పూర్వం నుండి వస్తున్నటువంటి రథం శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో మునిగిపోవడం ద్వారా అర్ధం శిథిలావస్థకు చేరింది. ఆ రతాన్ని ఆర్కియాలజిస్టులకు అప్పగించి నూతన రథాన్ని చేయించి స్వామి వారి రథోత్సవానికి సిద్ధం చేశారు. ఈ ఆలయాన్ని పూర్తిగా రాతితో నిర్మించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ వలన నీటిలో మునిగిపోయినటువంటి ఈ ఆలయాన్ని ఆ కట్టడాలను ఆధునిక ఆలోచనలతో వెలికి మందిర నిర్మాణం 1889లో రాజా సురభి వెంకట కుమార కృష్ణ బాల ఆదిత్య లక్ష్మారావు ఆధ్వర్యంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో రుక్మిణి, సత్యభామ సమేత మదన గోపాల స్వామి విగ్రహాలను పునం ప్రతిష్ఠించారు. రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మదన గోపాల స్వామిని దర్శించుకోవాలని ఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాజా ఎస్‌వికేకేబి ఆదిత్య లక్ష్మారావు అన్నారు.





రోడ్డును పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామం నుండి శా గాపూర్ వరకు రోడ్డును జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు బుధవారం రేచింతల నుండి శాఖాపూర్ వరకు గల రోడ్డులోపరిశీలించడం జరిగింది. ఇదివరకు బీటీ రోడ్డు వేయవలసి ఉన్నది కానీ వేయకపోవడాన్ని పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రేచింతల గ్రామస్తులు మాజీ సర్పంచ్ సరోజ రాఘవేందర్, రేచింతల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదయ్య, మాజీ జెడ్పిటిసి బాల కిస్టన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

30న ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ - కందనూలు

జిల్లా అంధ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో ఈనెల 30న ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాల మిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. క్యాటరాక్ట్ కంటి పొర గల వారికి, దృష్టిలోపం గల వారికి ఈ శిబిరంలో ప్రత్యేకంగా కంటి పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన వారిని, ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్‌నగర్ ఏనుగొండ లోని లయన్ రామ్ రెడ్డి కంటి ఆస్పత్రికి ఆపరేషన్ నిమిత్తం పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా బీపీ, షుగర్ రక్త పరీక్ష, కరోనా పరీక్ష, ఒక రోజు ముందుగానే చేయించుకోవాలని తెలిపారు. రోగులు తమవెంట ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ, సెల్ నెంబర్ తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440454284 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

25న జడ్పీ సర్వసభ్య సమావేశం

- జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం



నవతెలంగాణ - కందనూలు

జిల్లా ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 25న జిల్లా కేంద్రంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన శనివారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దేవ సహాయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, జిల్లాస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల పూర్తి సమగ్ర సమాచారంతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు మైనార్టీ విద్యార్థినిల దరఖాస్తుల నుండి ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.నిరూప ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల వివరాల విషయానికొస్తే కళాశాలలో సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో 80 సీట్లు ఉన్నాయన్నారు. ఇందులో మైనార్టీలకు 60 సీట్లు నాన్ మైనారిటీలకు 20 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ విద్యార్థినిలకు స్పాట్ అడ్మిషన్లు ఇవ్వబడునని తెలిపారు. అడ్మిషన్ వివరాల కొరకు 7995057922, 738532129 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ (ఏఐఎం) అధ్యక్షులు టి.మద్దిలేటి ఆధ్వర్యంలో మాదరి భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ దక్కన్ పీఠభూమి భాగ్యనగరంలో జన్మించిన సామాజిక ఉద్యమాల తొలి గురువు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. ఈయన హిందూ సమాజంలోని అస్పృశ్యతను, అంటరానితనాన్ని గమనించి అణగారిన వర్గాలలో చైతన్యం కలిగించుటకు కొన్నివేల సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్య వెలుగులను నింపారన్నారు. ఆనాటి హిందూ సమాజంలోని అతి భయంకరమైన దేవదాసి వ్యవస్థకు, కులాధిపత్య వ్యవస్థకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం చేసి నిజమైన ఆది హిందువులు ఈ మూలవాసులేనని చాటి చెప్పి, న్యాయపరమైన ఎన్నో హక్కులు ప్రజలకు కల్పించారు. 1910-30 మధ్యకాలంలో అనగారిన వర్గాలకు 26 పాఠశాల స్థాపించి మూల భారతీయుల విద్యా ప్రదాత అయ్యాడన్నారు. దళిత ఆత్మ గౌరవ పతాకని, గొప్ప సాంఘిక సంస్కర్తని భాగ్యరెడ్డి వర్మ త్యాగాలను కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే వారికి అర్పించే గొప్ప నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, చెన్నయ్య, నరసింహ, మంజుల, శివలీల, తైలిశ్రీను, రమేష్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చింతసత్తి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఐ-20 సినిమాను ఆదరించండి

- డైరెక్టర్ జంగిటి రాజేష్



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో బుధవారం ఐ20 సినిమా పోస్టర్‌ను డైరెక్టర్ జంగిటి రాజేష్ అండ్ టీం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ కళలలో కష్టపడే కళాకారులకు ప్రేక్షకుల నుండి వచ్చే చప్పట్లే గొప్ప ప్రోత్సాహమని, వాటినే అవార్డులుగా, అలంకరణ భూషణలుగా భావిస్తారని చెప్పి కళాకారులను ఉత్సాహపరిచారన్నారు. కళాకారుడికి పారితోషికం కంటే ప్రేక్షకుల నుండి వచ్చే ఈలలు చప్పట్లే వెలకట్టలేని ఆనందం ఇస్తాయన్నారు. ఒక సినిమాను నిర్మించాలంటే పగలు, రాత్రి తేడా లేకుండా పాత్రలో లీనమై డైరెక్టర్ నిర్మాతతో పాటు ఆర్టిస్టులు ఎంతో కష్టపడి నిర్మిస్తారని వారు పడ్డ కష్టాన్ని మర్చిపోవాలంటే సినిమా థియేటర్‌లో ప్రేక్షకుల చప్పట్లే గొప్ప ప్రోత్సాహం ఇస్తుందన్నారు. సినిమా గురించి, వనపర్తి జిల్లాలో జరిగిన సంఘటనలు కథగా తీసుకొని సినిమాలు నిర్మించినందుకు డైరెక్టర్ జంగిటి రాజేష్‌ను నిర్మాతను ఆయన అభినందించారు. ముఖ్యంగా ఈ సినిమాలో యాక్టింగ్ చేసిన వారందరూ నాగర్‌కర్నూల్ కళాకారులు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాగర్‌కర్నూల్‌లో ఇంత మంది కళాకారులు ఉండడం గొప్ప విషయమన్నారు. వారిని ఆదరిస్తే వారు ఇతర ఎంతోమంది కళాకారులకు పరోక్షంగా సహాయం చేసిన వాళ్లు అవుతారన్నారు. మన ప్రాంత కళాకారులను గుర్తించి పరిశ్రమలో వారికి కూడా అవకాశాలు కల్పిస్తున్న జంగిటి రాజేష్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో కూడా హైదరాబాద్ తరహాలో మినీ రవీంద్ర భారతి భవనాన్ని ఏర్పాటు చేసి సినీ కళాకారులకు అవార్డులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు మంచి సందేశాన్నిస్తున్న ఐ20 సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. మంచి సందేశం ఉన్న సినిమాను చిత్రీకరించినందుకు డైరెక్టర్, నిర్మాతకు, హీరోకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో సూర్యరాజ్, హీరోయిన్ సుహానా, మహేందర్, లిరిక్ రైటర్ దేవేందర్, ప్రొడ్యూసర్ నరేందర్ రెడ్డి, లాలు యాదవ్, సూరి, రవీందర్, ఇతర నాగర్‌కర్నూల్ సినీ కళాకారులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహ జయంతి



నవతెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తానందు శ్రీ భక్త లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయంలో నృసింహ జయంతి సందర్భంగా విశేష అభిషేకాలు, పూజలు, అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. దేవాలయం పుస్తకాన్ని గురుమాత కాశంశెట్టి విజయ లక్ష్మి ఆవిష్కరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులందరికీ కూడా ఉచితంగా పుస్తకాన్ని అందజేశారు.

ఘనంగా నోముల జంగయ్య వర్ధంతి



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల పరిధిలోని రాయిచెడు గ్రామంలో నోముల జంగయ్య మూడవ వర్ధంతిని స్మారక స్తూపం దగ్గర జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.మల్లేష్ మాట్లాడుతూ నోముల జంగయ్య సీపీఐ(ఎం) కోసం గ్రామాల్లో కష్టపడీ పార్టీ సిద్ధాంతాలకు ఎల్లవేళలా కట్టుబడి ఉండి చనిపోయే నాటికి కూడా ఎర్రజెండా తన ఇంటిపై పెట్టుకుని అభిమానం చాటుకున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ పాలనకు చర్మ గీతం పాడాలని యువతను కోరారు. దేశంలో రాష్ట్రంలో బీజేపీ విధానాలు వ్యతిరేకంగా ఎదుర్కొంటున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. జంగయ్య స్మారక స్తూపం వద్ద పాటలతో నినాదాలతో జోహార్లు జంగయ్య అంటూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోముల లింగమయ్య, సీపీఐ(ఎం) గ్రామ సీనియర్ నాయకులు గొడుగు చంద్రయ్య, మండల కార్యదర్శి చింతల నాగరాజు, సీపీఐ(ఎం) గ్రామ సెక్రెటరీ గొడుగు వెంకటయ్య, సింగారం చంద్రయ్య, మల్లయ్య, సాయిలు, శ్రీను, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన యూనిఫాం వస్త్రాలు

- మండలాల వారీగా పంపిణీ
- జిల్లాలో మొత్తం 60,423 మంది విద్యార్థులు
- పునః ప్రారంభం నాడే విద్యార్థులకు ఒక జత యూనిఫాం

నవతెలంగాణ - కందనూలు





జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే యూనిఫాంకు సంబంధించిన వస్త్రాలు జిల్లాకు చేరాయి. మండలాల వారీగా వస్త్రాలను పంపిణీ చేసి, ఎంపిక చేసిన స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫాంలు కుట్టించేందుకు జిల్లా విద్యాశాఖ, డీఆర్‌డీఏ శాఖల అధికారులు కసరత్తు ప్రారంభించారు. గతానికి భిన్నంగా ఈ ఏడాది తరగతుల వారీగా విద్యార్థులకు వేర్వేరు నమూనాల్లో యూనిఫాంలు కుట్టించేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు మార్గదర్శకాలను విడుదల చేశారు. తప్పనిసరిగా అదే మోడల్‌లో యూనిఫాంలను కుట్టించి, విద్యార్థులకు అందించాలని రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు ఆదేశించారు. ఒకటి నుంచి మూడు తరగతుల బాలికలకు బాడీ ఫ్రాక్‌లు, షర్ట్‌లకు సంబంధించి కొలతలతో సహా నిర్దేశించిన రీతిలోనే ఉండాలనే షరతు విధించారు. నాలుగు, ఐదు తరగతుల వారికి కూడా స్కర్టులు, చొక్కాలకు రెండు జేబులు, భుజాలపై క్లాకులు, రెండు చేతులకు క్లిప్పులు ఉండేలా నిబంధన పెట్టారు. ఆరు నుంచి 12 తరగతుల వారికి పంజాబీ డ్రెస్సులు కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. డ్రస్సులకు హ్యాండ్ క్లిప్స్, కాలర్ నెక్ పట్టీ, డ్రెస్‌పైన వాస్కోటు ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్యాంట్లు, నిక్కర్లు గతంలో మాదిరిగానే ఉండాలని సూచిస్తూ జిల్లా అధికారులకు విధివిధానాలతో సర్క్యులర్ జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఒకటి నుంచి 8 తరగతుల వరకు 46,529 మంది విద్యార్థులు కేజీబీవీ, మోడల్ స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. వారిలో బాలురు 22,796, బాలికలు 23,733 మంది ఉన్నారు. 9, 10వ తరగతుల్లో మొత్తం 12,418 మంది విద్యార్థులున్నారు. వారిలో 6,213, మంది బాలురు, 6,205 మంది బాలికలు ఉన్నారు. కేజీబీవీ మోడల్ స్కూల్లో చదువుతున్న 11 నుండి 12వ తరగతి వరకు 1,476 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో 99మంది బాలురు, 1377 బాలికలు ఉన్నారు.

మహిళా సంఘాలకు బాధ్యతలు..

ఏకరూప దుస్తుల తయారీ బాధ్యతను జిల్లాలోని మహిళా సంఘాలకు అప్పగించనున్నట్లు డీఈఓ తెలిపారు. ఇందుకోసం ఆసక్తి ఉన్న సంఘాలను ఆహ్వానించి, టెండర్లు ఖరారు చేయాల్సి ఉందని చెప్పారు. అనంతరం మండలాల వారీగా యూనిఫామ్స్ తయారు చేసే బాధ్యతను డీఆర్‌డీఏ అధికారుల సహకారంతో ఎంఈవోల పర్యవేక్షణలో సిద్ధం చేయించనున్నారు.

తొలిరోజే విద్యార్థులకు యూనిఫాంలు..



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాలల పునః ప్రారంభం జూన్ 12 నాడే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నాము. మహిళా సంఘాల వారితో ప్రత్యేకంగా చర్చించి యూనిఫామ్స్‌ను త్వరితగతిన సిద్ధం చేసేలా సూచిస్తాము. విద్యార్థులకు ఒక జత దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ ఎం.గోవిందరాజులు, జిల్లా విద్యాశాఖ అధికారి

విద్యా వైద్యానికి అధిక ప్రాధన్యత కల్పిస్తాం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ - ఉప్పునుంతల



విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పించి అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ తిపర్తి అరుణ నర్సింహారెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్లు లేకపోవడంతో బాధ్యతయుతంగా ఉండలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్తిస్థాయిలో కరెంటు అందటంలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అందుకుగాను అధికారులకు ఏదైనా సమస్యలున్నా తలెత్తినా సమస్యని పరిష్కరించి నిరంతరం కరెంటు అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం ఈదురుగాలులు సమయం కాబట్టి ఇలాంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఎంపీ రాములు మాట్లాడుతూ సమిష్టి కృషితోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైతుందని ఆ దిశగా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి మెలిసి ఉండాలని ఆయన సూచించారు. పాఠశాలలు పున: ప్రారంభం అయ్యేసరికి మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే వైద్య వృత్తిలో ఉన్నందున వైద్య రంగానికి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పించి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు. మూడు నెలలకు ఒకసారి జరిగే జనరల్ బాడీ సమావేశానికి నియోజక వర్గ స్థాయి సంబంధిత శాఖ అధికారులు కూడా హాజరవ్వాలన్నారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు చేపట్టి మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్ రావు, ఎంపీడీఓ లక్ష్మణరావు, తహసిల్దార్ శ్రీకాంత్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, స్థానిక నేతలు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సాయిపల్లిలో తాగునీటి ఇబ్బందులను తీర్చాలి

- తెలంగాణ మాదిగ దండోరా

జిల్లా అధ్యక్షులు డికే మాదిగ

నవతెలంగాణ - కొల్లాపూర్





మండలంలోని నర్సాయిపల్లి గ్రామంలో నెల రోజుల నుంచి ఎస్సీ దళిత కాలనీలో ఉన్న ట్యాంక్‌కు మంచినీటి సరఫరా ఇవ్వట్లేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా మండిపోతా ఉంటే తాగునీరు లేకపోతే అక్కడ నివసిస్తున్న దళితులు ఏం తాగి జీవనం కొనసాగిస్తారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారులు ట్యాంక్ అపరిశుభ్రంగా ఉండి నీటి వినియోగం లేకుండా ఉన్న కానీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వాటర్ ట్యాంకి శుభ్రపరచి చుట్టూ నల్లాల ఏర్పాటు చేసి ప్రజా అవసరాల కోసం వెంటనే మరమ్మతులు చేపట్టి తాగునీరు సరఫరా చేయాలని ఉన్నతాధికారులను కోరారు లేని పక్షంలో గ్రామస్తులతో తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో కలిసి గ్రామపంచాయతీ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శీలం వెంకటేష్, కుమార్ మాదిగలు పాల్గొన్నారు.

సీనియర్ మెట్లను క్షేత్ర సహాయకులుగా గుర్తించాలి

- వ్య కా సం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - కందనూలు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో సీనియర్ మెట్లుగా కొనసాగుతున్న వారిని క్షేత్ర సహాయకులుగా గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నరకం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సీనియర్ మెట్లుగా కొనసాగుతూ ఉపాధి కూలీలతో పని చేయిస్తూ ఎన్నో ఇబ్బందులకు ఒత్తిడిలో గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఈ పథకాన్ని తీసివేయడానికి ఎన్నో కుట్రపూరితమైన విధానాలను తీసుకొస్తూ ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఫోటో క్యాప్చర్ పేరుతో సీనియర్ మేట్లను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం గడ్డపారులకు రెండు రూపాయలు చెల్లించేదన్నారు. 20మంది చొప్పున ఒక మీటింగ్ నియమించి మేటకు ప్రతికూలి వెనక రెండు రూపాయల అదనంగా చెల్లించేదన్నారు. ప్రస్తుతం అవన్నీ తుంగలో తొక్కి కూలీలకు మేట్లకు మధ్యల తగాదాలు సృష్టించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. సీనియర్ మేట్లకు ఉపాధి కూలీల వేతనం మాదిరిగానే కూలి చెల్లిస్తుందన్నారు. జాబ్ కార్డు 100 రోజుల పని దినాలు పూర్తికాగానే పెట్టి చాకిరి చేస్తూ పని భారాన్ని మోపుతూ ఎలాంటి సౌకర్యాలు లేకుండా వారిని వీధిన పడే విధంగా చేస్తుందన్నారు. ప్రతి సీనియర్ మేటును ఫీల్డ్ అసిస్టెంట్‌గా గుర్తించి గౌరవ వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. అలాగే ఇన్సూరెన్స్ వర్తింపయాలని పని ప్రదేశాలకు వెళ్లడానికి ద్విచక్ర వాహనానికి పెట్రోల్ ఖర్చులతోపాటు ఫోటో క్యాప్చర్ చేయడానికి మొబైల్ రీఛార్జ్ కింద ప్రతినెల రూ.500 చెల్లించాలని డిమాండ్ చేశారు. మిమ్మల్నితో కూడిన సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డీఆర్‌డీఓ కార్యాలయ సిబ్బంది ఏవో ప్రతాప్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం 18 మందితో కూడిన జిల్లా సీనియర్ మేట్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా సీనియర్ మేట్ల కమిటీ కార్యదర్శి నందిపేట భాస్కర్, అధ్యక్షులు బల్మూర్ శంకర్, ఉపాధ్యక్షులు తిమ్మాజిపేట అనిత, అర్చన, సహాయ కార్యదర్శి హసీనా, సాంబశివుడు, లాల్ గౌడ్, కోశాధికారి రాందాస్, కమిటీ సభ్యులు రమేష్, నాగరాజు, సాయిబాబు, సత్యనారాయణ, రాజు నాయక్, శ్రీను, దేవ్ సింగ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ, అధ్యక్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలస్వామి, సహాయ కార్యదర్శి నాగరాజు, కమిటీ సభ్యులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలను వినియోగించుకోవాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్

పెద్దకొత్తపల్లి : రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సెవలను అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని యాపట్ల, చంద్రకల్, పెద్దకారుపాముల గ్రామాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్, తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ జనరల్ సెక్రెటరీ మధన్ మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మెన్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటివద్దనే సేవలందించేందుకు ఈ సంచార వైద్య సేవలు అందిస్తుందని, కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సంచార వాహన వైద్య సేవలు అందిస్తున్నా మని గురువారం వైద్య శిబిరంలో 86 మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించామన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జనరాల్ సెక్రటరి మధన్ మోహన్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేకంగా మొబైల్ వైద్య సేవలను రెడ్‌క్రాస్ ద్వారా అమలు చేస్తున్నామని, ప్రజలు, వృద్ధులు ఇంటివద్దనే బీపీ, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మెడికల్ యూనిట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ స్వర్ణలత, వైద్య అధికారి డా.విజయ్, రెడ్‌క్రాస్ సెక్రటరి సి.రమేష్ రెడ్డి, జిల్లా యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణ రావు, నారాయణ, సీహెచ్‌ట వెంకట శ్రీనివాస్, సూపర్వైజర్ బాలాజీ జ్యోతి, సురేష్, ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై నిఘా : ఎస్పీ

- పదిమంది పోటీ ఆఫీసర్లతో టీం ఏర్పాటు



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కల్తీ విత్తనా లను అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించిన దానిలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్తీ విత్తనాల మీద నిఘా ఉంచడానికి ఎస్పీ ఆదేశాల మేరకు పదిమంది పోలీస్ ఆఫీసర్లతో టీంను ఏర్పాటు చేశామని ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ టీం అగ్రికల్చర్ ఆఫీసర్‌తో కలిసి జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాపులో ఉన్న విత్తనాలను టెస్ట్ చేసి మంచి క్వాలిటీ ఉన్న విత్తనాలను రైతులకు అందేలా చేయాలని సూచించారు. ఒకవేళ కల్తీ విత్తనాలు రైతులకు అమ్మినచో వారిపైన చట్టరీత్య చర్య తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కల్తీ విత్తనాల మీద నిఘా ఏర్పాటు చేసిన టీం సీసీఐ సీఐ శంకర్ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. ఈ టీంలో ఎస్సై మహేందర్, తాడూరు ఎస్సై మహేష్, లింగాల ఎస్ఐ జగన్మోహన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ కార్మికులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ - అచ్చంపేట

ప్రయాణికులను క్షేమంగా గమ్యానికి చేర్చడంలో కార్మికుల కృషి కీలకం. ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యం ఉండా లంటే వైద్య పరీక్షలు చాలా అవసరం. సిబ్బంది ఆరోగ్యమే ఆర్టీసీకి ఆరోగ్యం అనే లక్ష్యంతో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే అచ్చంపేట డిపోలో రెండు రోజులుగా కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్నారు. డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు 450 మంది సిబ్బంది కార్మికులు ఉన్నారు. నాలుగు రోజులపాటు వైద్య పరీక్షలు నిర్వహణ జరుగుతుందని డిపో మేనేజర్ పీఎండీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నలుగురికి ఈసీజీ వైద్య పరీక్షలో సమస్యలు ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని తార్నాక ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. బుధవారం 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించ గా ఇద్దరికీ ఈసీజీ సమస్యలు ఉండడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. కార్మికులందరూ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని మేనేజర్ తెలిపారు.

కంటి ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- వంగూరు



మండలంలోని దిండి చింతపల్లిలో అదే గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి ఆస్పత్రి చెన్నైచే ఉచిత వైద్య శిబిరాన్ని మూడు రోజులుగా కంటి ఉచిత పరీక్షలు కొనసాగిస్తున్నారు. ట్రస్ట్ చైర్మన్ పద్మ భూషణ్ అవార్డు గ్రహీత వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో కండ్లు చాలా ముఖ్యమని కండ్లు లేని జీవితం శూన్యమన్నారు. ఇప్పటివరకు రోజుకు 200మంది చొప్పున 600మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇక్కడే వారం రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. అత్యాధునిక పద్ధతిలో ఇక్కడే కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నామన్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వచ్చిన వారికి ఇక్కడే భోజనం వసతి కూడా కలదు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రకాష్ గౌడ్ మాతృమూర్తి శ్యామలమ్మ 5రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసి మాజీ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం వారి స్వగృహానికి వెళ్లి మృతురాలు శ్యామలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పెద్దకొత్తపల్లి యువ నాయకులు బెట్టరి నాగరాజు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

మ్యారేజ్ కానుక అందజేత



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని కార్మికురాలు ఎర్ర నర్సనోళ్ల మణెమ్మకు మ్యారేజ్ గిఫ్ట్ కింద రూ.30 వేలను కానుకగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మ్యారేజ్ గిఫ్ట్‌ను లక్ష రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ కిష్టప్ప, హన్మంతు, బాలకిష్టప్ప, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి తాపీ మేస్త్రీ ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచర్ల గ్రామంలో మంగళవారం మద్దని శ్రీనివాసులు కుమారుడు మద్దని శివుడు ఆకస్మికంగా మృతి చెందాడు. బుధవారం అదే గ్రామానికి చెందిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్న తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.22 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రిర్లు మాట్లాడుతూ చిన్న వయసులోనే తమతో పని చేస్తూ ఆకస్మికంగా మరణించడం చాలా దురదృష్టవాదామని అన్నారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో చెప్పి ఇంకా కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే బెనిఫిట్స్ ను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. బాస్ట్ గ్రూపులో పనిచేసే తాపీ మేస్త్రీలు రూ.11 వేల ఆర్థిక సహాయాన్ని అందజే సి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆపదలో ఉన్న తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న వారందరికీ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, తిరుపతయ్య, బై రాజు, రామకృష్ణ,శివ, సైదులు,శ్రీను, శేఖరు,పంతులు శావకుల సత్యనారాయణ, టీ. రాముడు, చంద్రయ్య,డీ ఆనంద్, డీ.నాగరాజు, బీ జనార్దన్, చిన్న సాయిలు,బి రాముడు, బీ కుర్మయ్య, జీ. ఎల్లయ్య, జీ సైదులు, సలేశ్వరం, చిన్న ఎల్లయ్య,జి రాములు, నడిపి సాయిలు తదితరులు నివాళులర్పించారు.

జోరుగా మౌలిక వసతుల నిర్మాణ పనులు





నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన మౌలిక వసతుల నిర్మాణం పనులు జోరుగా కొనసాగుతున్నాయి మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల. ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలో మౌలిక వసతులు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. గత వారం రోజుల నుంచి పాఠశాలలో కిటికీల మరమ్మతుల పనులు , వంటగది తలుపులు, బండలు వేయించడం , బాత్రూం డోర్స్ పెట్టడం, టీన్లు వేయటం , పాఠశాల పై కప్పు మరమ్మతులు చేయించడం తదితర పనులు కొనసాగుతున్నాయి. అలాగే పాఠశాలకు (విద్యుత్) కరెంట్ సంబంధించిన పనులు త్వరలో పూర్తవు తాయని, పనులు చేయించే వారు మొహమ్మద్ హుస్సేన్ , ప్రశాంత్ పేర్కొన్నారు. పాఠశాలలో నిరంతరంగా పనులు చేపట్టడం జరుగుతుందని పనుల్లో నాణ్యత పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైమరీ ఉర్దూ మీడియం పాఠశాలో నూతన వాటర్ ట్యాంక్ కు పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు కుళాయిలు అమర్చడం పనులు త్వరలో పూర్తి చేయటం జరుగుతుందని తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలకు రూ 3 లక్షల 50, 000 వేలు ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలకు రూ . 3 లక్షల 50000 వేలు దాదాపు రెండు పాఠశాలలకు ఏడు లక్షలు నిధులు మంజూరయ్యాయి. వాటితో పాఠశాలలో మౌలిక వసతుల నిర్మాణం, మరమ్మతు పనులు జోరుగా కొనసాగుతున్నాయి. సకాలంలో పనులు పూర్తి చేయడం జరుగుతుందని ప్రశాంత్ , మొహమ్మద్ హుస్సేన్ పేర్కొంటున్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు

- ఏఎస్ఐ శ్రీదేవి

నవతెలంగాణ - నారాయణపేట



మహిళలను వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవని ఏఎస్ఐ శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం నారాయణపేట పట్టణ శివారు - దామరగిద్ద గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న ఇటుకబట్టీల తయారీ కేంద్రం వద్ద ఇటుక బట్టీలు తయారు చేసే ఒరిస్సా కూలీలకు నారాయణపేట జిల్లా షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, విద్యార్థుల చదువు ప్రాముఖ్యత తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ ఇటుక బట్టిలా దగ్గర పని చేసే సమయంలో మహిళలను ఎవరైన వేధింపులకు గురిచేసిన, మహిళలను మానసికంగా, శారీరకంగా ఇబ్బం దులకు గురిచేసిన, లైంగికంగా వేధించిన జిల్లా షీటీం పోలీసుల నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలన్నారు. తమ పిల్లల్ని చదువులు మాన్పించి కూలీలుగా, బాల కార్మికులుగా పనిచేయించరాదని, వాళ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని బాగా చదివించాలని, మహిళలకు సూచించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్రత్త పడాలని , ఎవరైన గిఫ్టులు వచ్చినాయి, మీ బ్యాంకు కేవైసీ అప్ డేట్ చేయాలని ఏటీఎం పిన్ నెంబర్, ఓటీపీ లు అడిగిన చెప్పరాదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930, డయల్100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు ఏఎస్ఐ శ్రీ దేవీ, బాల్ రాజు, మహిళలు, ఇటుక బట్టీల కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వే బ్రిడ్జ్‌ని ప్రారంభించాలి : బీకేఎస్

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల వే బ్రిడ్జ్‌ను ప్రారంభించాలని బీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వే బ్రిడ్జ్‌ని ప్రారంభించాలని కోరుతూ వ్యవసాయ మార్కెట్ కార్యాలయ అధికారి లక్ష్మణ్‌కు భారతీయ కిసాన్ సంఘం నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బీకేఎస్ నాయకులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిధులతో రైతులు పండించిన ధాన్యాన్ని తూకం చేయడానికి వే బ్రిడ్జ్‌ను ఏర్పాటు చేశారని, కానీ ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ రైతులకు, వ్యాపారస్తులకు నిరుపయోగంగా ఉన్న వే బ్రిడ్జ్ ను ప్రారంభించాలని కోరారు. ట్రాక్టర్లు, డీసీఎం, ఆటోల ద్వారా రైతులు తెచ్చిన ధాన్యం పెసర్లు, జొన్నలు, ఉల్లిగడ్డ, చింతపండు, వేరుశెనగ, ఆముదం, తెల్ల కుసుమలు, నల్ల కుసుమలు, పచ్చ జొన్న తదితర పంటలను రైతులు పండించి తెచ్చిన వాటిని వే బ్రిడ్జ్ కోసం బయటకు వెళ్లవలసి వస్తుందని , వెంటనే వ్యవసాయ మార్కెట్ యార్డులో బ్రిడ్జ్‌ను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రంగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి జంగిటి శ్రీనివాస్, క్యాతన్ పల్లి లింగు, తింగనోల నరసప్ప, కందుకూరు బుగేష్, అన్నసారం బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమయపాలన పాటించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లాలోని మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది నిర్ణీత సమయానికి విధులకు హాజరు కావడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పని చేసే ఆయాలకు వయసు నిర్ధారణ పరీక్షల కోసం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని, 65 సంవత్సరాలు పైబడిన ఆయాలకు జీవో ప్రకారం రిటైర్‌మెంట్ ప్రకటించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య తగ్గుతోందని, సంఖ్యను పెంచేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నించాలని సూచించారు. సూపర్ వైజర్లు రోజుకు రెండు కేంద్రాలను చెక్ చేయాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు లెక్కల్లో తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. శ్యామ్యాంను సక్రమంగా చేయాలన్నారు. కేంద్రాలకు బాలామృతం ప్లస్ సరఫరా అవుతోందా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. బాలామృతం ప్లస్ కేంద్రాలకు సరఫరా కాకపోతే మీరేం చేస్తున్నారని డీ డబ్లు ఓ నరసింహారావును ప్రశ్నించారు. పోషణ్ అభియాన్ అటెండెన్స్ ఎవరు వేస్తున్నారని, తప్పులు జరగకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. సర్వ మండలంలో ఎన్ని కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి ? ఎన్ని కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని సర్వ సూపర్ వైజర్‌ను అడిగి తెలుసు కున్నారు. వచ్చే నెల 10 వ తేదీలోపు అంగన్ వాడీ కేంద్రా లకు బి య్యం, గుడ్ల సరఫరా సక్రమంగా జరిగేలా సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడాలని డీడబ్ల్యూఓను కలెక్టర్ ఆదే శించారు. ఈ సమావేశంలో నారాయణపేట, మక్తల్, మద్దూర్ సీడీపీఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఏఎస్ఐ ఆంజనేయులు



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు సామాజిక అంశాలపై పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, గంజాయి, డ్రగ్స్, మద్యం, ధూమపానం తదితర వాటిని వాడటంతో మానసిక, శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు, జల్సాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారన్నారు. అలాంటి వాటికి ప్రజలు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్బుక్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్‌లైన్‌లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్‌లైన్ రుణ యాప్స్ నుంచి డౌన్లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడంతో వాళ్ల పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోతున్నారని పేర్కొ న్నారు. అలాగే అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్ ఎత్తరాదని , వీడియో కాల్స్ చేసి రికార్డు చేసి డబ్బులు కోసం అలాంటి మోసం చేస్తున్నారని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాల నుంచి మోసపోతే వెంటనే 1930,100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ గోపాల్, సృజన , హెచ్‌జీ శ్రీనివాసులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దీనజన బాంధవుడు తెలంగాణ వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధు లు కావాలని అన్నారు. జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిని కన్యాకుమారి మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడు దీన జన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ తన విద్యార్థి దశలో చదువులో రాణిస్తూ తోటి విద్యార్థులతో సఖ్యతగా మెలుగుతూ చదువు విలువలను తెలంగాణ ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని వెనుకబాటుతనంపై అప్పటి పాలక పక్షాలతో చర్చిస్తూ మెరుగైన సమాజం కోసం అహర్నిశలు శ్రమించిన సమైక్యవాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు యూ. సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు

క్రికెట్ శిక్షణ శిబిరం విజయవంతం



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ శిక్షణ శిబిరం ఇంచార్జీ లు మహమ్మద్ మొహసిన్, సతీష్ లు తెలిపారు. ఏప్రిల్ 21న ప్రారంభమైన క్రికెట్ శిక్షణ శిబిరం మే 22వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది అన్నారు. యువతను క్రికెట్ క్రీడలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం లో 110 మంది యువకులు శిక్షణను పొందారన్నారు. నాగర్ కర్నూల్ ప్రాంతంలో ఇలాంటి శిక్షణా శిబిరాలు నిర్వహించడం వల్ల గ్రామీణ క్రీడాకారులలో క్రికెట్ పట్ల నైపుణ్యత పెరుగుతుందన్నారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ల సారధ్యంలో విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతోపాటు హెచ్ సి ఏ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు యువకులకు ధ్రువ పత్రాలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఎంతో ఉత్సాహంగా శిక్షణ పొందిన విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రికెట్లో మంచి మెలకువలు నేర్పించడంతోపాటు తర్ఫీదును అందించిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ సురేష్ లకు శిక్షణ ఇచ్చిన శిక్షకులకు వారు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణాకాలంలో అండర్ 16అండర్ 19 పోటీలను కూడా నిర్వహించినట్లు శిక్షకులు మొహసిన్, సతీష్ లు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులు క్రికెట్ అభిమానులు, పట్టణ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా జీలుగ విత్తనాలు

- ఏవో గణేష్ రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్

జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊట్కూర్ లోని ఆగ్రో రైతు సేవ కేంద్రం లో పంపిణీ కి సిద్ధంగా100 బస్తాలు జీలుగ విత్తనాలు ఉన్నాయని పేర్కొన్నారు. 30 కే జీల బస్తా ధర రూ.1116లు ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డ్, పాస్ బుక్ జిరాక్స్ మీ గ్రామ వ్యవసాయ శాఖ ఏఈఓ దగ్గర పర్మిట్ తీసుకొని ఊట్కూర్‌లోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో విత్తనాలు తీసుకోవాలని రైతులకు సూచించారు.

కనుల పండువగా బోనాలు



మక్తల్ : మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కేశనగర్‌లో కేంచమ్మ దేవాలయం , కర్రెమ్మ దేవాలయంలో బోనాలను కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారికి భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించి తమతమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. అంతకుముందు కేంచమ్మ అమ్మవారికి కళశంలో నది జలాలూ తీసుకువచ్చి డప్పు వాయిద్యాలతో ఊరేగించి కేంచమ్మ అమ్మవారికి అభిషేకం చేశారు. ధూప.. దీప నైవేద్యాలతో అమ్మవారికి భక్తులు ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశిస్సులు భక్తులపై ఉండాలని ఈ వర్షాకాలం వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండలని కోరుకున్నారు.ఆలయ చరిత్రను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు జుట్ల నర్సప్ప, జుట్ల తోక హనుమంతు, చిన్నన్న,జుట్ల వెంకటప్ప, జగదీష్,గుడిసె నర్సిములు, వివరించారు. అమ్మవారి ప్రతిష్టను గత 100 సంవత్సరాల క్రితం కుల పెద్దలు ప్రతిష్ఠించి ఇక్కడి ప్రజలకు అండదండలుగా ఉన్నారని , ఆమె ఆశీస్సులతో నేటికి కేషవనగర్‌లో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని రాజకీయ ప్రముఖులు మక్తల్ శ్యాసన సభ్యులు వాకిటి శ్రీహరి హాజరై ప్రతేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా , బీజేపీ రాష్ట్ర సంపర్క్ అభియాన్ చైర్మన్ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్,వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ చిన్న హను మంతు, సీనియర్ నాయకులు జుట్ల శంకర్ .తెలుగుదేశం పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి , బీఆర్ఎస్ యువ నాయకులు జుట్ల సాగర్ , కాంగ్రెస్ నాయకులు అమర్,వాకిటి శ్యామ్, వాకిటి కిష్టప్ప,బోయా నర్సిములు, 3వ వార్డు కౌన్సిలర్ జగ్గలి రాములు, కాంగ్రెస్ యువ నాయకులు జుట్ల సూదర్శన్ తదితరులు హాజరై పూజలు నిర్వహించారు.

అంగ రంగ వైభవంగా .. లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు



నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండలంలోని బైరాపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం నిత్య హోమం , అభిషేకం , పూర్ణ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం, వాహన సేవా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీరిని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి , మాజీ సర్పంచ్ యాదయ్య , మాజీఉపసర్పంచ్ రమేష్ నాయకులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



ఆర్టీసీ ప్రాంగణంలో తిరగని ఫ్యాన్లు

• ఇబ్బందుల్లో ప్రయాణికులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని గొప్పలు చెప్పు కోవడం తప్పా ఆ సంస్థ క్షేత్రస్థాయిలో అమలు చేసేది శూన్యమే. వేసవి కాలంలో ఆర్టీసీ ప్రాం గణం కనీసం తాగునీరు, చల్లనీరు గాలి అదే పరిస్థితి కనబడటం లేదు. కనీసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులకు సేద తీం'డానికి కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి. ఆర్టీసీబస్టాండ్ లోనే కనీస సౌకర్యాలు కరువయ్యాయి అని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ ఆభివృద్ధి పథంలో నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరుకుంటున్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ద్విచక్రవాహనం పట్టివేత

నవ తెలంగాణ - ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లాలోని బుధవారం ధరూర్ మండల కేంద్రంలో ధరూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అదే తరుణంలో భీంపురం గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన యజమాని డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టు కున్నారు. ద్విచక్రవాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టుబడ్డ ద్విచక్ర వాహనాన్ని కోర్టుకు ఫైన్ కట్టి కోర్టు ద్వారా బైక్‌లు తీసుకోవాల్సిందిగా యజ మానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం.. ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ..

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ప్రైవేట్ వ్యాపారులు విచ్చలవిడిగా రైతులను దోచుకుంటున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. బుధవారం లత్తిపురం, బీరెల్లి, బసలచెరువు తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రత్యేక అధికారిని శృతి ఓజా, కలెక్టర్ సంతోష్ దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ఇంకా దాదాపు 45 నుంచి 50శాతం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయలేదని పేర్కొ న్నారు. రైతులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడం,ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర క్వింటాల్‌కు 4 కేజీల తరుగు తీయడం, గన్నీ బ్యాగుల కొరత, వడ్లు కాంటా వేసిన తర్వాత కూడా లారీలలో మిల్లుకు ఎత్తుకుపోయేదాకా రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులు కాయడం, హమాలీ చార్జీలు, పురుకోస చార్జీలు రైతులే చెల్లించడం వంటి విధానాల ద్వారా ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు రైతులు అమ్ముకుంటున్నారన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలకు ధాన్యాన్ని అమ్ముకోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని ధాన్యం ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక తదితర రాష్ట్రాలకు వెళుతుందని, ప్రస్తుతం బియ్యం ధరలు పెరగడానికి , బియ్యంలో నాణ్యత తగ్గడానికి ఇది కూడా ఒక కారణమని అన్నారు. హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, పురుకోస టార్పాలిన్ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యం డబ్బులు వెంటనే రైతులఖాతాలో జమచేయాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు, కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలకు .. సంపూర్ణ మద్దతు : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సామాజిక ఉద్యమాలకు కార్మిక వర్గంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకటస్వామి , వీ వీ నరసింహ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో దళితుల ఉద్యమానికి సహకారంగా రూ.6,800లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు కార్మిక వర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులు చేసే ప్రతి పోరాటం, ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ సామాజిక ఆర్థిక సమానతలు రూపుమాపడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళితుల అభ్యున్నతి కోసం అంతరాలులేని సమాజం కోసం కేవీపీఎస్ చేసే పోరాటాలకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జీ.రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరం జ్యోతి మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా అణచి వేయబడిన దళిత జాతి కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. తమ సామాజిక ఉద్యమాలకు మద్దతుగా నిలబడటమే గాక తమకు హార్థిక, ఆర్థిక సహకారాన్ని అందించి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కార్మిక వర్గానికి, సీఐటీయూ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి

• ట్రాఫిక్ ఎస్ఐ టీ. బాలచంద్రుడు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ టీ. బాలచంద్రుడు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాలతో జిల్లా కేంద్రం లోని సీఐ కార్యాలయ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ తన సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ టీ. బాలచంద్రుడు మాట్లాడుతూ.. వాహనం నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేయొద్దని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదం డ్రులపై కేసులు నమోదు చేస్తాన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహ నాలను నిలపొద్దన్నారు. ఒకటి లేదా రెండు అంత కంటే ఎక్కువ ట్రాఫిక్ చలానాలు ఉంటే ఆన్‌లైన్‌లో లేదా మీసేవ ద్వారా చెల్లించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు డ్రైవ్ చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• జెడ్పీ చైర్ పర్సన్ సరిత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై మాట్లాడారు. పలువురు జెడ్పీటీసీలు తమ మండలాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా, వాటి పరిష్కారానికి తీసుకుం టున్న చర్యలపై అధికారులు వివరించారు. ఇందులోని ప్రధాన అంశాలపై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ సదరెమ్ ధ్రువపత్రాలు పొందేందుకు స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వర్షాకాలం ప్రారంభం కాగానే హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠ శాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా టీఆర్టీ ద్వారా కొత్త టీచర్ల నియామకం చేపట్టే వరకు వాలంటీర్ల నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు సమయానికి విధులకు రావాలని, వివిధ టెస్టులు బయటకు రాయకుండా అందుబాటులో ఉన్న ల్యాబ్ లోనే చేయాలన్నారు. అక్కడ ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షాకా లంలో పారిశుధ్య పనులను చేపట్టి రోగాలు వ్యాప్తి చెందకుండా అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. అయిజ నుంచి మేడికొండ వరకు ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, అయిజ పట్టణంలోని వంతెన పనులు కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకం పెరుగుతోందని,



దాంతో క్యాన్సర్ వ్యాధితో మరణించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ సరోజమ్మ, జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ, జెడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

• కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ప్రత్యేక అధికారిని,ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ శృతి ఓజా అధికారులకు సూచించారు. బుధ వారం గద్వాల మండలం బీరెల్లి, లత్తిపురం గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బీ.ఎం.సంతోష్‌తో కలిసి ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొను గోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. డాటా ఎంట్రీ పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ, రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు



కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వర్షాలవల్ల ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్ర త్తలు తీసుకో వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 70 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది. ప్రస్తుతం 10 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్ర స్థాయి సిబ్బంది మొదలుకొని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వి మల, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాధిత పోలీసు కుటుంబాలను ఆదుకుంటాం

• జిల్లా ఎస్పీ రితిరాజ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అనారోగ్యం కారణంగా మృతి చెందిన పోలీస్‌ల కుటుంబాలను ఆదుకుంటామని ఎస్పీ రితిరాజ్ అన్నారు. ఇన్సిడెంటల్ చార్జెస్ కింద రూ.10,000/- రూపాయాల చెక్‌ను అందజేశారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ఈ సంవత్సరం జనవరి నెలలో మరణించగా బాధిత కుటుంబ సభ్యులకు ఇన్సిడెంటల్ చార్జెస్ కింద రూ.10,000ల చెక్‌ను ఎస్పీ అందజేశారు. ఈ సంద ర్భంగా వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరా లను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తా మని అన్నారు. బాధిత



కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ సతీష్, సూపరిం టెండెంట్ నాగేందర్, హెడ్ కానిస్టేబుల్ భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలు అమలు చేయాలి

• మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి

నవతెలంగాణ - ఉండవల్లి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. గ్రామపంచాయతీ పరిధిలోని సగ్రిగేషన్ షెడ్ డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం నర్సరీలు పరిసర పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని మానపాడు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరవెల్లి, పల్లెపాడు, నారాయణపురం , చండూరు, పెద్ద అందాల పాడు గ్రామాలను సందర్శించి ఎక్కడ స్థానిక అధికారులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు. హరితహారం కింద మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉండే పరిసరాలపై ఎప్పుడెప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు స్థానికులు పాల్గొన్నారు.





దోస్త్ అడ్మిషన్ కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల: గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన కళాశాల అడ్మిషన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. దోస్త్ అడ్మిషన్ లో భాగంగా కళాశాల అధ్యాపకులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసి కళాశాలలోని కోర్సులకు సంబంధించిన సమాచారాన్ని మరియు సౌకర్యాలను వివరించారు. అలాగే బైపీసీ ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులకు అప్లైడ్ న్యూట్రిషన్ మరియు బయోటెక్నాలజీ కోర్సులను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. దోస్త్ అడ్మిషన్ లో ఏమైన సందేహాలు ఉంటే కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, దోస్త్ కో- ఆర్డినేటర్ హరిబాబు ఫోన్ నెంబర్ 8008259315 మరియు టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ఫోన్ నెంబర్ 8919705736 సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గట్టు : గురువారం ఉదయం 7.00 నుంచి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత విద్యుత్ ఏఈ చిన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132/ కే వీ ఎస్ ఎం అయిజ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే.. 33 కేవీ మిట్టదొడ్డి , గొర్లఖాన్ దొడ్డి ఫీడర్ పైనా రుతుపవనాల రాకకు పూర్వం (వర్షాకాలం ముందు) చేయవలసిన మరమ్మతుల పనులు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో గట్టు మండలం పరిధిలోని 33/ 11 కేవీ మాచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్, కేటీ దొడ్డి మండల పరిధిలోని 33/11 కే.వీ చింతలకుంట సబ్ స్టేషన్‌కు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. పైనపేర్కొన్న సబ్ స్టేషన్ పరిధిలోని మాచర్ల, బల్గేర, చమన్ ఖండొడ్డి, కొత్తపల్లి, మల్లంపల్లి ,చింతలకుంట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

ఘనంగా సవరమ్మ దేవర ఉత్సవాలు



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని పారుచ్చర్ల, మన్నాపురం,అల్వాల్ పాడు గ్రామాల్లో పారుచ్చర్ల సవారమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతకు గ్రామస్తులు కుంభాలతో వెళ్లి పూజలు నిర్వహించారు. బంధు మిత్రులతో కలిసి విందుభోజనం చేశారు. ఊర్ల దేవర సందర్భంగా గ్రామాలలో బంధుమిత్రులతో సందడిగా మారింది.

గ్రామదేవతలను దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - ధరూర్



గద్వాల నియోజక వర్గంలోని ధరూరు మండలంలోని వివిధ గామాలలో గ్రామ దేవతల దేవర సందర్భంగా పార్చర్లలో సవారమ్మ అవ్వని, ఇందువాసిలో ఇంజమ్మ అవ్వను, రాయపురంలో పెద్దమ్మ వ్వను, మన్నాపురంలో ధరూర్ మండల కేంద్రంలో సవరమ్మవ్వను, అల్లపాడు కర్రెమ్మవ్వ, సవరమ్మవ్వలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్, విష్ణు ,ప్రేమ్ రాజ్,బలరాం నాయుడు, రంగస్వామి, లక్ష్మన్న, వెంకట్ రాములు, బంగి పరుష, రాముడు, అంజి, రామాంజనేయులు, గోపాల్ రమేష్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.